అగ్ని ప్రమాద బాధితురాలి కుటుంబానికి పలువురు చేయూత

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితురాలు యాదాది శ్రీదేవి కుటుంబాన్ని మంగళవారం పలువురు పరామర్శించారు. సీతానగరం మండలంలోని శ్రీవీర బ్రహ్మేంద్ర సంఘం తరుపున కమిటీనాయకులు ఆచారి, శంకరరావు, అప్పారావు, జగదీశ్వరరావు, రామకృష్ణలు 10వేల రూపాయలను అందజేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అందజేసిన 5వేల రూపాయలను సీతానగరం నాయకులు సాల హరిగోపాలరావు, గరికయ్య, అరవింద్‌కుమార్, సబ్బాన శ్రీనివాసరావు బుడితి శ్రీనివాసరావు తదితరులు అందజేశారు. పెదబోగిలి ఉప సర్పంచ్ కంకణాలపల్లి అరవింద్ కుమార్ 3వేల రూపాయలు అందజేసారు. పెదబోగిలి మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు 2వేల రూపాయలు అందజేశారు. సీతానగరం సుంకరివీధి వార్డుమెంబర్ పిన్నింటి రామారావు 2వేల రూపాయలు అందజేశారు. గెద్దలుప్పి కూడలిలోఉన్న కృషి విద్యానికేతన్ కరెస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు పాఠశాల తరుపున 2వేల రూపాయలు అందజేశారు. సీతానగరం వాసవిక్లబ్ తరుపున నెలకు సరిపడే నిత్యావసర సరుకులు,వస్త్రాలు అందజేసినట్లు సంఘ నాయకులు మమ్ముల విశ్వేశ్వరరావు సత్యనారాయణ, లక్ష్మణరావు, దేవుడు లు తెలిపారు. సర్వస్వం కోల్పోయిన శ్రీదేవి కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయాన్ని అధికారులు అందజేయడంలో మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలువురు విమర్శిస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన బాధితురాలకు ప్రభుత్వ పరంగా తక్షణమే బియ్యము, కొంత నగదును చెల్లించాల్సి ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం.

మహిళా వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ ఆధ్వర్యంలో అక్రమ రవాణా నిర్మూలన

- బాల్య వివాహాల నివారణ - లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మక్కువ : మహిళా వెల్ఫేర్ సొసైటీ సీతానగరం పార్వతీపురం మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పార్వతీపురం మన్యం జిల్లా మరియు టాటా కంపెనీ వారు సంయుక్తంగా నిర్వహించిన. మానవ అక్రమ రవాణా నిర్మూలన. బాల్య వివాహాల నివారణ. లైంగిక వేధింపులపై అవగాహన. పాఠశాలకు మధ్యలో బడి మారిన డ్రాప్స్ మరియు డ్రాప్ అవుట్‌లు సీజనల్ వారీగా వచ్చిన వ్యాధులు వాటి కోసం జాగ్రత్తలు పైన అవగాహన. ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుక్క చిన్నబాబు మహిళా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రిటైర్డ్ (విశ్రాంతి ఇరిగేషన్ అడిషనల్ ఎస్సీ ఐఉద్యోగి) ఎస్సీ విశాఖపట్నం, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మంచు పల్లి. శ్రీరాములు హిందీ మాస్టర్, కామేశ్వరరావు పాస్టర్.అతిధులుగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలుండి నుంచి వచ్చిన గిరిజన ప్రజలకు రెడ్ క్రాస్ సొసైటీ నుంచి దోమతెరలు నిరుపేదలకు వస్తువులు టార్పాన్ ఇవ్వడం జరిగింది. పైన తెలిపిన విషయాలపై పెద్దలు గ్రామస్తులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 200 వరకు గిరిజనులు పాల్గొనడం జరిగింది. మహిళా వెల్ఫేర్ సొసైటీ, గౌంజి ఫౌండేషన్ నుండి కొన్ని గ్రామాలకు 750 కిట్లు బట్టలు రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది మహిళా వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది టాటా కంపెనీ మండల కోఆర్డినేటర్ విజయ్ పాల్గొనడం జరిగింది.

భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్..!

ఇసుక బస్తాలతో తాత్కాలికంగా పూడ్చిన గండి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని రావాడ వట్టి గెడ్డ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయింది దీంతో రైతులు వరద నీరు పంట పొలాలపై పడటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ విషయమై చిన మేరంగి నీటి సంఘం అధ్యక్షులు రావాడ వట్టి గెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్ వెంటనే స్పందించి కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్ స్థానంలో ఇసుక బస్తాలతో గండిని పూడ్చారు ప్రస్తుతం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు చేపట్టారు భారీ వర్షాల వలన కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్ విషయాన్ని రావాడ వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరడం జరిగిందని ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్ తెలియజేశారు.

కార్మికుల హక్కులు, భద్రతపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : కార్మికుల హక్కులు, భద్రత కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన పార్వతీపురం మన్యం జిల్లా ఏఐటీయూఈసీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్నట్లుగానే ఎనిమిది గంటల పని పద్ధతి కొనసాగించాలని, అదనపు పనులు చేయిస్తే తగినంత ఓవర్ టైం భత్యం చెల్లించాలనే నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, కార్మిక చట్టాల సవరణల పేరుతో కార్మికులకు అన్యాయం జరుగుతోందని, ఇది శ్రామిక వర్గాన్ని దోపిడీ చేయడానికి దారితీస్తుందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులను యంత్రాల్లా వాడకూడదని వారికి తగిన వేతనాలు, భద్రత, విశ్రాంతి, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం యాజమాన్యం బాధ్యత అని హితవు పలికారు. అలాగే కార్మిక విభాగం అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, చట్టాలను ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు పాల్గొన్నారు.

తిత్తిరి పంచాయతీలో ఏనుగుల సంచారం

భయాందోళనలో గిరిజనం

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని తిత్తిరి పంచాయతీలోగల గిరి శిఖర గ్రామాలు తులసి, సిడిగూడ, పులిపుట్టి, టోంపలపాడు పరిసర గ్రామాల్లో మంగళవారం నాలుగు ఏనుగులు గుంపు సంచరిస్తూ గిరిజన రైతులు సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న,వరి, అరటి పంటలను ధ్వంసం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుంకి ఏనుగు తీసుకువచ్చి ఏనుగులను దూర ప్రాంతాలకు తరలిస్తామని ఇచ్చినటువంటి హామీని తక్షణమే నెరవేర్చి మా పంటలకు మా ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు.

మన్యంలో ఆణిముత్యం

ఆదివాసీ బిడ్డకు ఒకేసారి 2 సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం కొండాడ పంచాయతీ మారాయవలస గ్రామం లోవగూడ గ్రామానికి చెందిన సవర మురళి, 1) సెంట్రల్ కార్పొరేషన్ అఫ్ ఇండియా - జూనియర్ కమర్షియల్ ఎగ్జిక్యూటివ్, 2) హౌసింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా జూనియర్ ఎగ్జిక్యూటివ్ (టెక్నికల్ ఆఫీసర్) రెండు ఉద్యోగాలు ఒకేసారి విజయాన్ని సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమని, మారుమూల గిరిజన ప్రాంతం పేదరికంలో పుట్టి ఎంతో కష్టపడి చదివి, అనేక ఆర్థిక ఇబ్బందులు, కష్టాలు వచ్చినా దానిని అధిగమించి ఉద్యోగ విజయాన్ని సాధించడం గిరిజన ప్రాంతానికి గర్వకారణమని కొనియాడిన సామాజిక కార్యకర్త ఎస్.పి.పెంటయ్య తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విజయం సాధించారని తెలిపారు.

కెమిశీల హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం/కొమరాడ : కొమరాడ మండలం కెమిశీల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో వసతి గృహ నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వహించని హెచ్ఎం కు గిరిజన సంక్షేమ శాఖ, ఉప సంచాలకులు ఆర్. కృష్ణవేణి షోకాజ్ జారీ చేసిన సందర్భంగా మంగళవారం ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో పత్రికా సమావేశంలో (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ కొమరాడ మండలంలో కెమిశీల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హెడ్ మాస్టర్ తీరు వల్ల పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్య కుంటుపడుతుందన్నారు. గతంలో ఉన్నటువంటి ఐటీడీఏ పిఓ అశుతోష్ శ్రీ వాస్తవ్ జూలై 22వ తేదీన పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారని, ఆ సమయంలో హెడ్ మాస్టర్ బాధ్యతారహితంగా ఉండడం బయటపడిందని వెంటనే "షోకాజ్" నోటీస్ జారీ చేయడం జరిగిందన్నారు. ఏదో మార్పు వస్తుంది అనుకుంటే ఆయన పనితీరు ఏమాత్రం మారలేదు మరలా "షోకాజ్" నోటీస్ ఇచ్చారని, ఇలా ఎన్నిసార్లు షోకాజ్ నోటీసులు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే బాధ్యతారహితంగా ఉన్న వాళ్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల పట్ల బాధ్యతారహితంగా ఉన్న వారిపై షోకాజ్ నోటీసులతో కాలయాపన చేయొద్దని సంబంధిత అధికారులను కోరారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్యం అందించాలని కోరారు. అలాగే తప్పుడు అటెండెన్స్ వేస్తున్నారని వాదనలు బలంగా వినిపిస్తున్నాయన్నారు. వీటిపై తక్షణమే జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి సిద్ధంగా అడాలి వ్యూ పాయింట్

కలెక్టర్ డా. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : ఆడలి వ్యూ పాయింట్ అతి సుందరమైన ప్రాంతమని, పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సీతంపేట వద్ద గల అడాలి వ్యూ పాయింట్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాల్లో ఒకటని, జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక కేంద్రంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. అయితే ప్రకృతి సిద్ధంగా ఉండి, ఆహ్లాదకర వాతావరణంలో ఉండే ఈ వ్యూ పాయింట్ లో కాంక్రీటుతో కట్టిన కట్టడాలు కన్నా వెదురుతో చేసిన కట్టడాల వలన సహజసిద్ధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయడం వలన విశేషంగా పర్యాటకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విచ్చేసే పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు పాలకొండ మునిసిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పట్టణాభివృద్ధికి అవసరమైన టౌన్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ పరిధిలో ఉండే చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువుల చుట్టూ మొక్కలను నాటి సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయడం వలన పాదచారులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మునిసిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందరూ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న అధికారులకు సంబంధించిన చార్టులను ప్రజలకు తెలిసేలా ఉంచాలని అన్నారు.ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్,జిల్లాపర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు కస్తూరిబా ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి ఎంపిక

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కస్తూరిబా పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న కమ్మిడి. కృష్ణకుమారికి ప్రతిష్టాత్మక నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కు ఎంపికయ్యారు. ఈ అవార్డును సరదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న హైదరాబాద్ లక్డి కపుల్ లోని భాస్కర ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. శారద ఎడ్యుకేషన్స్ సొసైటీ ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా అత్యుత్తమ బోధన పద్ధతులు సృజనాత్మక ఆవిష్కరణలు, విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డును అందజేస్తుంది. ఈ ఏడాది ఎంపికైన వారిలో కమ్మిడి కృష్ణకుమారి కూడా ఒకరు కావడం అల్లూరి జిల్లా ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. కృష్ణకుమారి ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేందుకు ప్రత్యేకమైన బోధన పద్ధతులను అభివృద్ధి చేశారు. అంతేకాకుండా ఆమె విధుల విషయంలో ఖచ్చితమైన సమయపాలన ఆమె పాటిస్తుంది. ఆమెకు వచ్చే వేతనలలో ఎంతో కొంత పేదవారి కోసం, తల్లితండ్రులు లేని అనాధ పిల్లల కోసం, వృద్ధుల కోసం అనేక సేవలు ఆమె అందిస్తుంది. విద్యార్థులలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన శక్తి పెంపొందించడంలో ఆమె కృషి ప్రశంసనీయం. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రముఖ నాయకులు, ఆయా సంస్థ ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికుల నిరాహార దీక్ష

విశాలాంధ్ర-మోతుగూడెం : ఏపీ జెన్కో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట నిరాహార నిరాహారదీక్ష చేపట్టారు. కాంట్రాక్ట్ కార్మికులను ఏపీ జెన్కో సంస్థలో విలీనం చేసి, నేరుగా జీతాలు చెల్లించాలని, ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించే కార్మికులకు ఏజెన్సీ అలవెన్సులు మంజూరు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలని, సంస్థను నమ్ముకుని 60 సంవత్సరాలు వయసులో రిటార్డ్ అవుతున్న కాంట్రాక్టర్ కార్మికులకు గ్రాడ్యుటీ ఇప్పించాలని, ఏపీ జెన్కో హాస్పిటల్ నందు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని, 2018వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సర్వీస్ ఇన్సెంటివ్ ఇవ్వడం జరిగిందని అనంతరం 2019వ సంవత్సరంలో వైసిపి ప్రభుత్వం దానిని రద్దు చేసిందని కావున సర్వీస్ ఇన్సెంటివ్ తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఒంపూరు గంగులయ్యకు పార్టీలో సముచిత స్థానం

- జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా గంగులయ్య బాధ్యతలు స్వీకరణ
- జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీర వెంకట్

విశాలాంధ్ర-చింతపల్లి : పార్టీ బలోపేతానికై కృషిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఒంపూరు గంగులయ్యకు పదవి కల్పించడం ద్వారా మరోమారు నిరూపితం అయిందని జనసేన పార్టీ అరకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట అన్నారు. జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా నియమితులై విజయవాడలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ అరకు పార్లమెంట్ పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఒంపూరు గంగులయ్యను పార్టీ ముఖ్య నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్, జనసేన పార్టీ యువ నాయకుడు గాజుల శ్రీను, కొమ్మంగి పంచాయతీ నాయకుడు పోటుకూరి జయరాజ్ లతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శ్రమించిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఈ సందర్భంగా రుజువైందన్నారు.గంగులయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయి నుంచి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీలకు చెందిన వారిని సర్పంచ్ లుగా, ఎంపీటీసీలుగా, జడ్పీటిసిలుగా అధిక స్థానాల్లో గెలిపించుకునే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

కొట్నాపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది

మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధి కొట్నపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వరి పంటలో చీడ పీడాల, క్రిమిసంహార, ఎరువుల, యాజమాన్యం పద్ధతులు తెలియజేయడం జరిగింది. ప్రధానంగా యూరియాకి బదులుగా నానో యూరియా వాడమని ఆయన సూచించారు. జీవ ఎరువులైన ఫాస్పరస్ సొల్యూబలైజింగ్ బాక్టీరియా, పోటాష్ రిలీజింగ్ బాక్టీరియా వాడమనీ ఆయన అన్నారు. అదేవిదంగా వరిలో ఆకుముడత పురుగు అక్కడక్కడా కనిపిస్తుంది. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 %ంజూ% పౌడర్ పిచికారీ చేయవలసిందిగా రైతులకి తెలియజేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు, రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు : మండలంలోని కాకరపాడు పిట్టచలం గ్రామాల మధ్యన జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం పిట్టచలం వైపు నుండి కొయ్యూరు ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడు పిట్టచలం పెట్రోల్ బంక్ దాటిన తర్వాత రోడ్డు పక్కన నిర్మించిన సైడ్ వాల్ ను ఢీకొట్టి తుళ్ళిపడ్డాడు. ప్రమాదఘటనలో యువకుడి తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గుర్తించిన ప్రయాణికులు 108కి సమాచారం ఇవ్వడంతో కొయ్యూరు నుండి 108 వచ్చినప్పటికీ యువకుడు అప్పటికే మృతి చెంది ఉండడంతో సిబ్బంది వెనుతిరిగారు. మృతుడు కొయ్యూరు స్టేషన్లో హెూమ్ గార్డ్‌గా పనిచేస్తున్న సుందరరావు కొడుకుగా గుర్తించారు. మితిమీరిన వేగమే యువకుడి ప్రాణాలు తీసినట్లు పలువురు పేర్కొంటున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దేవరపల్లి క్వారీ నిర్వహణ నిలిపేయాలని కలెక్టర్‌కి వినతి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల దేవరపల్లి క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ నేపథ్యంలో గతంలో కురిడిమెట్ట కొత్తబు గ్రామాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మళ్లీ క్వారీ తవ్వకాలు జరుగుతాయన్న నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. కురిడిమెట్ట కొత్తబు గ్రామాల ప్రజలు సంయుక్తంగా గతంలో ఏడాది పాటు పోరాటం చేస్తూ దేవరపల్లి క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ తాత్కాలికంగా నిలుపుదల చేసిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కాగా క్వారీ యజమాని, కొంతమందిబడ నేతలతో చేతులు కలిపి అధికార దాహంతో పోలీసులతోకుమ్మక్కై కురిడిమెట్ట కొత్తబు గ్రామాల ప్రజలను పోలీస్ స్టేషన్ లో పిలిపించి భయాందోళనకు గురి చేస్తున్న అక్రమ కేసులు పెటిస్తామని బెదిరిస్తూ రాత్రి సమయాల్లో స్టేషన్లో పిలిపించి బెదిరింపులకు పాల్పడడంతో భయాందోళన చెంది కురిడిమెట్ట కొత్తబు గ్రామాల ప్రజలు సంయుక్తంగా కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని, విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఐటీడీఏ పీవో కి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయా గ్రామాల ప్రజలు వెల్లడించారు. కాగా ఇప్పటికే 2 పర్యాయాలు ఇదే అంశం పై గ్రీవెన్స్‌లో పిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు. సోమవారం రాత్రి పోలీసులు స్టేషన్ కు పిలిచి బెదిరించడంతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశామని, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ జరిపి నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఇచ్చిన హామీ తమకు న్యాయం జరుగుతుందని నమ్మకం ఉందని ఆసాభ్యావం వ్యక్తపరిచారు. కాగా ఇప్పటికే ఇదే క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ నేపథ్యంలో కురిడిమెట్ట కొత్తబు గ్రామాల్లో 11మంది చిన్నారుల సైతం మరణాలు సంభవించిన సంగతి, ఇళ్లు పగుళ్లు పంట పొలాలకు రాళ్ళు పడి పంట సరిగా లేకుండా పోవడం ఇలా పలు సంఘటనల దృష్ట్యా, భయాందోళనకు గురై మరల క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ జరిగితే మరల ప్రాణ నష్టానికి బలై పోతామని ఇల్లు గుళ్ళైపోతుందని భయంతో క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ జరగడానికి అనుమతి రద్దు చేయాలని కోరుతూ ఆందోళన వ్యక్తపరిచారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ జీవో-51ను తక్షణమే రద్దు చేయాలి

సర్పంచ్ సునీత డిమాండ్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇచ్చిన జీవో నెంబర్ 51 తక్షణమే రద్దు చేయాలని గసభ సర్పంచ్ పాంగి. సునీత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవయుగ, ఆదాని బడ కార్పొరేట్ కంపెనీలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 30 కేంద్రాలలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఒప్పందలు చేసుకోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం జారీ చేసిన 51 జీవో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తుందని దుయ్యబట్టారు. గత వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. వైసిపి ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేదని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న భూములు, వనరులు సంపదను దోచుకుని పోతుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పిశాచట్టం, గ్రామ సభల అధికారులను తుంగలో త్రొక్కి ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా అనుమతులు వెంటనే రద్దు చేయకపోతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు మెంబర్ సత్యనారాయణ, రాజ్ కుమార్, గోపాల్, రాములమ్మ, మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

దారకొండలో రెండు చోట్ల దొంగతనాలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ గ్రామంలో ఒకే రాత్రి రెండు చోట్ల దొంగతనానికి పాల్పడిన దుండగులు దబ్బకోట హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న కాళిదాసు మేస్త్రి అను బైక్ మెకానిక్ షాపు వద్ద దుండగుడు లోనకు ప్రవేశించి షాపులో ఉన్న రెంటీలు హెూమ్ థియేటర్ విలువైన మిషన్లు పట్టుకొని వెళ్ళిపోయాడు. అయితే ఈ దశ్యాలు సీసీ కెమెరాలు రికార్డ్ అయ్యాయి సీసీ కెమెరా ఉందని తెలుసుకున్న దుండగుడు దాన్ని తీసి గట్టిగా నేలకు కొట్టడంతో అది కూడా పాడైపోయింది. సుమారు వీటి విలువ 30 వేల రూపాయలు ఉంటుందని మెకానిక్ కాళిదాసు మేస్త్రి అన్నాడు. ఆ షాపు తర్వాత దారకొండ మెయిన్ బజార్ లో ఉన్న కఅష్ణ బైక్ మెకానిక్ షాపులో సుమారు 11 గంటలకు షట్టర్ తాళాలు పగలగొట్టి దుండగుడు లోనకు ప్రవేశించాడు. అయితే మెకానిక్ షాప్ కృష్ణ షెడ్ లో ప్రతిరోజు 10:30 నుండి 11 గంటల వరకు వాళ్లు మెకానిక్ వర్క్ చేస్తూనే ఉంటారు. దుండగుడు షాపు లోపటికి ప్రవేశించగానే మెలుకువగా ఉన్న కృష్ణ ఒకసారి కేకలు వేయడంతో దుండగుడు తప్పించుకుని పారిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న ధారకొండ గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు.

సీలేరులో పోస్టుమార్టం రూమ్ ఏర్పాటు చేయాలి



విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో పోస్టుమార్టం రూము ఏర్పాటు చేయాలని జిల్లా డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్ కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి 70 కిలోమీటర్లు దూరంలో ఉన్న చింతపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోస్టుమార్టం రూము ఉండడం వల్ల సీలేరు సమీపంలో ఉన్న 6 పంచాయతీలు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈప్రాంతంలో ప్రమాదాల వల్ల గాని ప్రమాదవశాత్తు గాని, ఎవరైనా ఆత్మహత్యలు, బలవన్మరణాలు చేసుకొని మరణించినా కాని పోస్టుమార్టం చేయించుకోవాలి అంటే సుమారుగా రెండు, మూడు రోజులు టైం పడుతుందని దీనివల్ల సంబంధించిన కుటుంబాలు తీవ్ర మానసిక వత్తిడి మరియు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన ప్రాంతం అంతా ఒక జిల్లాగా అయినప్పటికీ పోస్టుమార్టం సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పాడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా జిల్లా పరిపాలన అధికారులు ఈ ప్రాంత ప్రజలు ఆవేదన, వారి మనోభావాలను అర్థం చేసుకొని ఈ ప్రాంతంలో పోస్టుమార్టం రూము ఏర్పాటు చేయాలని కోరారు.

గాయత్రీదేవి అవతారంలో అమ్మవారు

విశాలాంధ్ర-ఎటపాక : గాయత్రీ దేవిగా భక్తులను దర్శించి తోటపల్లిలో జై మాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రెండోరోజు అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి సన్నిధికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదమంత్రాల నడుమ దుర్గమ్మ భక్తుల పూజలందుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. కార్యక్రమంలో దుద్దుకూరి సతీష్, నలజాల రాకేష్, వంశీ, వెంకట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం.. కుటుంబ జీవనశైలికి దోహదం

- స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- దేవుళ్ళ రూపంలో కనిపించే ప్రత్యక్ష దైవాలు వైద్యులు
- చింతపల్లి జెడ్‌పీటీసీ సభ్యుడు బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని మహిళలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి జెడ్ పీ టీ సీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పక్షోత్సవాలను నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్‌పిఏ) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతపల్లి జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిని (డి సి హెచ్ ఎస్), స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అదే క్రమంలో టీబీ ముక్తాభారత్ కార్యక్రమంపై కూడా వైద్యాధికారులు, సిబ్బందితో టీబీ అంతం మన పంతం అనే నినాదాన్ని అనుసరించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటిసి సభ్యుడు బాలయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళల కొరకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలను, వైద్యాధికారుల దృష్టికి తీసుకు వచ్చి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మహిళలు ఆరోగ్యం.. ఆ కుటుంబాల జీవనశైలి సాఫీగా సాగేందుకు దోహదపడు తుందన్నారు. కనిపించని దైవాలు దేవుళ్ళు అయితే ప్రత్యక్షంగా కనిపించే దైవాలు వైద్యాధికారులని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్యాధికారుల సేవలు వెలకట్టలేనివనే విషయాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో డిసిహెచ్ఎస్, స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి మాట్లాడుతూ "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" వంటి కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో వివిధ రకాల అనారోగ్య పరిస్థితులపై మహిళలు అవగాహన పెంచు కోవాలని ఆమె సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో గర్భాశయ సమస్యలు,అధిక రక్తపోటు, మధుమేహం, ఇతర

ఆరోగ్య పరీక్షలు, గర్భిణీల నమోదు, వ్యాధి నిరోధక టీకాల సేవలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, క్షయ వ్యాధి నిర్ధారణ కోసం కఫం నమూనాల సేకరణ మరియు అందుకు సంబంధించిన వైద్య పరీక్షలు, పోషకాహారం మరియు ఆరోగ్య కరమైన జీవనశైలి తదితర అలవాట్ల పై మహిళలకు ఈ సందర్భంగా ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు, కూటమి నాయకులు రీమల ఆనంద రావు తదితరులు మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ వాసవి, మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ సాహితీ,, స్థానిక చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రభావతి, డెంటిస్ట్ డాక్టర్ చంద్ర శేఖర్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రమేష్, డాక్టర్ లావణ్య, డాక్టర్ రుక్మిణి, ఈఎన్‌టి వైద్య నిపుణురాలు డాక్టర్ చందన, ఫిజియోథెరపీ డాక్టర్ సరోజినీ, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి., హెడ్ నర్సులు రవణమ్మ సరోజినీ, వెంకట రత్నం, సీతమ్మ, కూటమి నాయకులు మంగ్లు, షేక్ ఖాసిం వలీ, అప్పారావు, ఏనుగుల సత్యనారాయణ, చింతపల్లి, గూడెం కొత్త వీధి మండల టీబీ సూపర్వైజర్లు అశోక్ కుమార్, ప్రసాద్, ఎస్ టీ ఎల్ ఎస్ ఏవి ఏ వెంకటరావుతోపాటు వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

మహిళ వెల్ఫేర్ సొసైటీ, ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ, టాటా కంపెనీ ఆధ్వర్యంలో భారీ సదస్సు

విశాలాంధ్ర-మక్కువ : మండలం పార్వతీపురం మన్యం జిల్లా కి చెందిన.దబ్బ గడ్డ పంచాయతీ విజయరాంపురం గ్రామం లో మహిళా వెల్ఫేర్ సొసైటీ మరియు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. టాటా కంపెనీ. వారి యొక్క సమన్వయంతో ఆధ్వర్యంలో పలు గ్రామాలు కేసలి ఒడిస్సా రాష్ట్రం చెందిన గ్రామం విజయరాంపురం. సోమిడివలస జిల్లేడు వలస. ఎర్ర సామంతుల వలస గేదెలు వలస చుట్టుపక్క రిజన గ్రామస్తులకు సుమారుగా 300 వరకు రావడం జరిగింది. మహిళా వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ముఖ్య అతిథిగా చౌక్కా చిన్నబాబు (రిటైర్డ్ అడిషనల్ ఎస్ఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విశాఖపట్నం విశ్రాంతి ఉద్యోగి మహిళా వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ఏ పద్మ మరియు రెడ్ క్రాస్ సొసైటీ మంచ శ్రీరామ్ బొబ్బిలి కామేశ్వరరావు పాస్టర్ టాటా కంపెనీ మండల కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కూడా రావడం జరిగింది ముఖ్యంగా అక్రమ రవాణా బడి మధ్యలో మానివేసిన పిల్లలకు. బాల్యవివాహాలు నిర్మూలన. పోషక ఆహారము ఆరోగ్యము పైన మనకి సీజనల్గా వచ్చిన వ్యాధులపై అప్రమత్తగా ఉండాలి అనే అంశాల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మంచి పల్లి శ్రీరామ్ (పార్వతీపురం జిల్లా) మాట్లాడుతూసేవ చేయడం మహా భాగ్యం అని తెలియ చేశారు. డా,మంచుపల్లి శ్రీరాములు గారు మాటలు ఆడుతూ ఈ మధ్య చాలామంది తాగుడుకి బానిసలుగా మారుతున్నారు అని వారి మార్చడం అందరి కర్తవ్యం అని చెప్పారు.చుక్క చిన్న బాబు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయము పోషక ఆహారాలకు సంబంధించిన గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా మీరందరూ ఎంతో ఆరోగ్యంగా ఉండగలుగుతార మీరు ఆరోగ్యకరంగా ఆహారం తింటారు కానీ నీటి శుభ్రత మీకు ఉండదు కాబట్టి ఆ నీటిని వేడి చేసుకుని తాగడం అలవాటు చేసుకోవాలి ఆరోగ్యకరమైనటువంటి పురుగు మందులు లేని కూరగాయలు మీరు చక్కగా పండించుకుని మంచి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు చిన్న వయసులో వివాహాలు చేస్తే పిల్లలకు అనారోగ్యం తో బాధపడతారని మీరు ఎక్కువగా పట్టణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు గిరిజన ప్రాంతాల్లో పిల్లలు ఇంటి పనులకు చేరడం వలన అక్రమ రవానికి శారీరకంగా మానసికంగా బాధపడడం ఎంతో మంది పిల్లలు నేను చూశాను మధ్యనికి బానిసలు ఆరోగ్యం చెడిపోతుంది అని వారికి సూచన ఇవ్వడం జరిగింది. కామేశ్వర రావు మాట్లాడుతూ. ప్రజలు స్వచ్ఛమైన మనస్సు కలిగి ఉంటారు మరి కొన్ని చదువు మధ్యలో మానేయడం చదువు పట్ల అవగాహన లేకపోవడం వలన కొన్ని ఇబ్బందులకు గురవుతారు కాబట్టి అందరూ బాగా చదువుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున దోమ తెరలు, కార్పుటర్లు పంపిణీ చెయ్యడం మహిళా వెల్ఫేర్ సొసైటీ గుంజి ఫౌండేషన్ వారి సహకారంతో ఈ నెల 530 కుటుంబాలకు

క్లాత్ ఫర్ వర్క్ విధానం పైన బట్టలు ఇవ్వడం జరిగింది 'గ్రామ సమస్యలు ఉంటే ముఖ్యంగా కాలువలు స్మశానాలు మొదలుకొని ప్రజలందరికీ సంబంధించిన సమస్యలను గుర్తించి వారి ద్వారా స్వచ్ఛందంగా పరిష్కారం చేసుకునేదిగా ప్రజలను చైతన్యపరిచి వాళ్ళకి ఈ యొక్క కిట్స్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం మహిళా వెల్ఫేర్ సొసైటీ తరుపున పద్మ గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా చైల్డ్ మ్యారేజ్ గుర్తిస్తున్నాము వీటి వలన పిల్లలకి ఇబ్బంది అని తెలియజేశారు. టాటా కంపెనీ విజయకుమార్ మాట్లాడుతూ పూర్వం పండించిన పంటలు పూర్వం పద్ధతులు పంటలకు వాడి మరల అలవాటు చేసుకుని ఆరోగ్యం ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా వెల్ఫేర్ సొసైటీ వారు సిబ్బంది రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది ముఖ్యంగా ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలకు సేవలు అందిస్తున్నటువంటి సిహెచ్ అప్పారావు మాస్టర్‌ని మరియు గంగరాజు పాస్టర్ పెద్దవలస వీరిని సన్మానించడం జరిగింది.

పెంచిన పని గంటల విధానాన్ని ఉపసంహరించుకోవాలి

సిఐటియు డిమాండ్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వున్న 8 గంటల పని విధానాన్ని 10 నుండి 13 గంటలకు పెంచుతూ, అలాగే మహిళలతో రాత్రిపూట పని చేయించుకోవచ్చని అసెంబ్లీ లో పెట్టిన బిల్లును వ్యతిరేకిస్తూ సిఐటియు రంపచోడవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజవొమ్మంగిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పెంచిన పని గంటల తీర్మానాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించు కోవాలని, కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి, ఆశ, మిడ్డే మీల్స్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు కే.వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, భవననిర్మాణ సంఘం మండల నాయకులు ఎస్ వీరబాబు, ఇతర ప్రజా సంఘాల నాయకులు సత్యవతి, మేరీ, మంగ, లక్ష్మీ,రమణ, చినమ్ములు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు గాయత్రీ మాత అవతారంలో దుర్గమ్మ తల్లి

విశాలాంధ్ర-జిమాదుగుల : భవానీ పీఠంలో భక్తులకు దర్శనమిచ్చిన సందర్భంగా జిమాదుగుల బీవీకే పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రిన్సిపల్. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గాయత్రి మంత్రాన్ని 108 సార్లు నాలుగు గంటల పాటు ఏకధాటిగా జపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్. రమేష్ కుమార్. మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా గాయత్రి అవతారం పంచ భూతాలకు సాక్షి అని భూమి ఆకాశం నీరు అగ్ని వాయువు అన్నిటితో దేశమంత ముడిపడి ఉందని మానవ శరీరం కూడా మంచి భూతాలతోనే సృష్టింపబడిందని హిందూ తత్వశాస్త్రం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు ఆతవ శ్రీనివాస్, బీవీకే కరస్పాండెంట్ ఎం మత్య రాజు కె.వి రమణ ఆతవ కొండలరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ కె రాంబాబు హాజరై గాయత్రీ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు నుర్మాని మత్య కొండం నాయుడు, అడపా బాబురావు, భవానీలు స్వామినాయుడు, చంటి, కొమ్మోజు సత్తిబాబు, బివికె పాఠశాల ఉపాధ్యాయనిలు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పరిశీలన

- ప్రత్యేక వైద్య శిబిరాలతో మెరుగైన వైద్యసేవలు, అవగాహనా కార్యక్రమాలు
- ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర-బెలగాం : స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న వైద్య పరీక్షలు పరిశీలించారు. వైద్య శిబిరాన్ని ఎంత మంది ప్రజలు వినియోగించుకున్నారు, ఆరోగ్య సమస్యలు, చికిత్స వివరాలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు. మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాదులు బిపి, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు, పిల్లలకు వైద్య పరీక్షలు, పోషకాహార ఆవశ్యకత, ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్, క్షయ నిర్ధారణ పరీక్షలు, సికిల్ అనీమియా పరీక్షలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, ఆయుష్ వైద్య సేవలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పిఎంజెఎవై సేవలు, ఆరోగ్యం,

పరిశుభ్రతపై అవగాహన కల్పించడం మొదలగు సేవలు వైద్య శిబిరంలో అందజేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 2వ తేదీ వరకు ఆయా పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారులు డా. జి. ధరణి, డా. పి.ఎల్ గోపాలకృష్ణ, స్పెషలిస్ట్ వైద్యులు డా. కామేశ్వరి, డా. భరత్ చంద్ర, డా. రమ్య, ఆయుష్ వైద్యులు డా. సుశీల, డెమో సన్యాసిరావు, సూపర్వైజర్లు వెంకటనాయుడు, జయలక్ష్మి, శంకర్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలో ఎటువంటి అవినీతి జరగలేదు

- అసత్య ప్రచారాలు మానుకోండి
- పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోని పెద్దమటపల్లి గ్రామపంచాయతీలో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలు వాస్తవం కాదని, ఎటువంటి అవినీతి జరగలేదని, అసత్య ప్రచారాలు మానుకోండి అంటూ పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి మంగళవారం వార్డు సభ్యులు చిక్కాల పద్మారావు, తుర్రం శాంతమ్మలతో కలిసి ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ దురుద్దేశాలు ఉంటే రాజకీయంగా తేల్చుకోవాలని, కొంతమంది కావాలని పెద్దమటపల్లి గ్రామపంచాయతీపై అవినీతి ఆరోపణలు చేసి ప్రజల్ని గందరగోళానికి గురి చేస్తే సహించేది లేదని సర్పంచ్ హెచ్చరించారు. ప్రజా అవసరాల నిమిత్తం గ్రామాల్లో ఏ పని చేసినా ఆయా అధికారులు చేసిన ఎంబి రికార్డ్ ఆధారంగానే డబ్బులు ఇస్తారు తప్పితే ఇష్టానుసారంగా మార్చుకునే పద్ధతి ఇప్పుడు లేదని, పంచాయతీ అధికారుల ద్వారా పంచాయతీలోని ఎటువంటి నిధులు వచ్చిన ఆ నిధుల్ని ప్రజల సమస్యల పరిష్కారానికి ఖర్చు చేశాం తప్పితే ఇష్టానుసార పద్ధతిలో ఎక్కడ వృధా చేయలేదని వారన్నారు. ఆరోపణలు చేసేవారు ఇష్టం వచ్చినట్లు నన్ను కించపరుస్తూ అవమానపరుస్తూ ప్రచారం చేస్తే ఊరుకోమని అన్నారు. నూతిగూడెం నుంచి గుర్రంపేట మధ్యలో పెద్ద ఎత్తున గోతులు ఉంటే నేను

సర్పంచ్‌గా గెలిచిన వెంటనే గోతులు పూడ్చటం జరిగిందని, చేసిన పనికి అధికారులు ఎంబి రికార్డు చేశారు తప్పితే అడ్డగోలుగా నిధులు మార్చుకోలేదని గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసు కోకుండా నోరు ఉంది కదా అని అదుపులో లేకుండా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. పంచాయతీలకు నాలుగేళ్లుగా సరైన నిధులు రాక పంచాయతీలలో జరిగే అభివృద్ధి కుంటుపడుతుంటే ఏఒక్కరూ మాట్లాడలేదని ఇవాళ రాజకీయ దురుద్దేశాలతో పంచాయతీ సర్పంచులపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మీకు, మీ గ్రామం పై అంత ప్రేమ ఉంటే పోలవరం ముంపు పేరు చెప్పి ఎటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిలిపివేయడాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. రైతులందరూ రైతు భరోసా కేంద్రాల చుట్టూ యూరియా కోసం పడిగాపులు పడుతుంటే చోద్యం చూస్తున్న బిజెపి నాయకులు గా చలామణి అవుతున్న మీరు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మీకు అంత స్పృహ ఉంటే 2022 సంవత్సరంలో అవినీతి జరిగిందనుకుంటే ఇప్పటివరకు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యకు జనసేన నాయకుల అభినందనలు

జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్

విశాలాంధ్ర-జీకే వీధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్యకు పలువురు జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లే వీర వెంకట్ ఆధ్వర్యంలో పార్టీకి చెందిన నాయకులు గంగులయ్యను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గంగులయ్య తన విస్తృత అనుభవంతో జానపద కళలకు రాష్ట్ర స్థాయిలో పెద్దపీట వేస్తారని, సృజనాత్మకతకు కొత్త దిక్సూచి అవుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి పలువురు పార్టీ ముఖ్యులు, కార్యకర్తలు హాజరై గంగులయ్యకు అభినందనలు తెలుపుతూ, వారి నూతన బాధ్యతల్లో విజయాన్ని కోరారు. గంగులయ్యకు అభినందనలు తెలిపిన వారిలో జనసేన పార్టీ నాయకులు పేదవలస సర్పంచ్ పాంగి కృష్ణారావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ , జనసేన పార్టీ పెద్దవలస పంచాయతీ ఉపాధ్యక్షులు గదుతూరి రమణ, సప్పగడ్డ ఆనందరావు, జనసేన పార్టీ పేద వలస పంచాయతి అధ్యక్షులు వీరోజి త్రిమూర్తులు, సూర్ల వీరేంద్ర కుమార్, రఘువంశి,గాజుల శ్రీను, పోటుకూరి జయంత్, పాంగి శ్రీను, బ్రహ్మాజీ, గెమ్మల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణం పోషకాలమయం

వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : జిల్లేడు ద్రావణంలో అనేక పోషకాలు ఉంటాయని అన్ని పంటలపై పిచికారి ద్వారా ఆరోగ్యవంతమైన పంటను పండించవచ్చని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు .పిండ్రంగివలస గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లేడు మొక్కలో తెల్లని లేటెక్స్‌తో పాటుగా కార్డియాక్ గ్లైకోసైట్స్ మరియు ఫ్లేవనాయిడ్స్, ఫినాల్స్ ఉంటాయని ఇవి పంటకు పోషకాలను అందించడంతో పాటుగా పురుగులు మరియు తెగుళ్లను కూడా సమర్థవంతంగా నివారిస్తుందని జిల్లేడు అన్నారు. జిల్లేడు ద్రావణం తయారీ అతి సులువైనదని ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 కిలోల జిల్లేడు ఆకు 10కిలోల ఆవు పేడ 10 లీటర్ల ఆవు మూత్రం వేసి 48 గంటల పాటు మురగపెట్టి వడగట్టి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని పత్తి పంటపై పేనుబంక పచ్చ దోమ ఆశించి ఉన్నాయని దీని నివారణకు వేప గింజల కషాయం ఉత్తమమైనదని తెలిపారు. పత్తిని ఫిబ్రవరి నెల వరకు పండించేటప్పుడు గులాబి రంగు పురుగుపై జాగ్రత్త వహించాలని అంతేకాకుండా పత్తి తీసివేసిన తర్వాత ఎండు పువ్వులను నాడెపు గుంతలో వేసుకుని నాణ్యమైన ఎరువులు తయారు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఎలాంటి ఎరువులు పురుగు మందులు వేయకుండా కేవలం గ్రామం నుండి వస్తున్న వ్యర్థపు నీటి ద్వారా పండించిన రైతు వై.లక్ష్మణరావు పత్తి పంటను పరిశీలించారు. ఎలాంటి తెగుళు లేకుండా ఆరోగ్యంగా ఉందని రైతులు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అనంతరం సిఆర్‌పి కర్రీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 200 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్నాన వీరయ్య గ్రామ పెద్దలు సింహాచలం ఆదినారాయణ గ్రామ వ్యవసాయ సహాయకులు ఝాన్సీ పాల్గొన్నారు.

కళశాలల్లో శక్తి టీంల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పార్వతీపురం పట్టణంలో ఉన్న గాయత్రి డిగ్రీ కళాశాల, వాసవి జూనియర్ కళాశాలలను సందర్శించి అందులో గల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పిస్తూ ప్రతి చోట ధైర్యంగా తమకు ఏ సమస్య వచ్చినా శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబరు 112 లేదా వాట్సాప్ నెంబర్ 7994385111 కి కాల్ చేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాస రావు(1154), మహిళా కానిస్టేబుల్ ఎన్. పద్మ (492), శక్తి టీం 1 పార్వతీపురం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి రెండవ రోజు పసుపు కొమ్ములతో ప్రత్యేక అలంకరణ

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి యున్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవములు భాగంగా రెండవ రోజు అనగా తే 23-09-2025 ది విదియ మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అవతారం అలంకరణ లో ప్రత్యేక పూజలు జరిగినవి. ముందుగా శ్రీ అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక అలంకరణ చేయడమైనది. తదుపరి గణపతి పూజ, పరివార దేవతల అందరకు హోమం, శ్రీగాయత్రీ హోమం, మండప వునః పూజ, గరిక హోమం శ్రీగణపతికి విశేష హోమ కార్యక్రమంలు అత్యంత వైభవోపేతంగా శాస్త్రోక్తంగా జరిగినవి. తదుపరి విశేష హోమములు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలను విజయనగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కె శ్రీనివాస శర్మ గారిచే నిర్వహించడం జరిగినది సాయంత్రం విశేష హోమాలు జరిగాయి. ఈ విశేష కార్యక్రమంలలో అనేక మంది భక్తులు పాల్గొనిరి. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో తగు ఏర్పాట్లు చేయడ మైనది. సిబ్బంది మార్కొండ మురళీ నాయుడు పాల్గొనిరి రేపటి దినం అనగా మూడవరోజు తే24-09-2025 ది బుధవారం శ్రీ అన్నపూర్ణ దేవి అవతారం శ్రీ అమ్మవారికి గాజులతో అలంకరణ తదుపరి రుద్రాభిషేకం, రుద్ర హోమములు జరుగును. కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందవలసినదిగా కోరుచున్నాను భక్తులకు ఎటువటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి జాగ్రత్తలు తీసుకుంటున్న కార్యనిర్వహణ అధికారి బి .శ్రీనివాసరావు తెలియపరిచారు.

జిల్లేడు ద్రావణం స్ప్రే వలన పంటలకు ఎంతో మేలు

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు శ్రావణ్‌కుమార్‌నాయుడు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మండలంలోని చింతలబెలగాం గ్రామంలో యం.సత్యంనారాయణ, పెద్దింటి కృష్ణ, జామి శంకరరావు, ఎస్.కూర్మ నాయుడు తదితర రైతుల క్షేత్రాలలో 7.50 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ ద్వారా జిల్లేడు ద్రావణం స్ప్రేయింగ్ చేయడం కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా రైతులుతో జిల్లా ప్రభందుకులు మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ సమయంలో ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు.రసాయనిక ఎరువులు అయిన ఫొటాస్‌కు బదులుగా, ఖర్చు లేకుండా జిల్లేడు ద్రావణం స్ప్రేయింగ్ చేసుకోవడం వలన అధిక ప్రయోజనం రైతులు పొందుతారన్నారు. డ్రోన్‌కి 1ఎకరాకు 400రూపాయలు ఖర్చు అవుతుందనీ, జిల్లేడు ద్రావణంకు ఖర్చు ఏమి ఉండదని, పంటలకు హాని చేసే పురుగులు, తెగుళ్ల నియంత్రణకు బాగా పని చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జట్టు వ్యవస్థాపకులుమరియు సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ డొల్లు పారినాయుడు మాట్లాడుతూ గ్రామాలలో రైతులు పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేయాలి అంటే ఈ డ్రోన్ ద్వారా సులువు అవుతుందనీ ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించడం జరిగింది. అనంతరం రీజనల్ టెక్నికల్ అధికారి జి.హేమసుందర్ మాట్లాడుతూ డ్రోన్ వలన ఉపయోగాలు లాభాలుగూర్చి రైతులతో వివరించారు. అంతేకాకుండా రీజనల్ పరిధిలోని ప్రకృతి వ్యవసాయ చేస్తున్న గ్రామాలలోని రైతులు ఇటువంటి కార్యక్రమాలు వినియోగించుకోవాలని రైతులను అయన కోరారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏఆర్ శ్రీను వాసురావు, మాస్టర్ ట్రైనర్ బి.శ్రీరామ్, బి.ధనుంజయ, యం.కృష్ణ పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో ఆరోగ్యం మెరుగు

ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి

విశాలాంధ్ర-బెలగాం : ఆరోగ్యానికి ఆయుర్వేదం ఆవశ్యకతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి తెలిపారు. 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని మంగళవారం సీతానగరం మండలం బూర్జ ఆయుర్వేద వైద్యశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద ఆవశ్యకత మరియు అందుబాటులో ఉన్న ఉచిత ఆయుర్వేద వైద్య సేవలపై డాక్టర్ హేమాక్షి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రతీఏటా సెప్టెంబర్ 23వ తేదీన జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆయుర్వేద ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్ సారాంశం అని అన్నారు. మన దేశ ఆయుర్వేద వైద్యానికి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉందనీ, దీర్ఘకాలికంగా వేధిస్తున్న అనేక రుగ్మతలకు ఆయుర్వేద వైద్యం ద్వారా మంచి ఫలితాలు ఉంటున్నాయని తెలియజేశారు. కాలానుగుణంగా ప్రబలే కొన్ని అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం చక్కని పరిష్కారం అనీ, ఇప్పటికే పలు గ్రామాల్లో ఉచిత ఆయుర్వేద శిబిరాలు నిర్వహిస్తూ అనేక రుగ్మతలకు వైద్యం అందజేస్తూ ప్రజల్లో ఆయుర్వేద ఆవశ్యకతపై అవగాహన పెంపొందిస్తున్నామని ఆమె తెలిపారు. ఆయుష్ శాఖ ద్వారా ఆశా కార్యకర్తలకు కూడా శిక్షణ ఇచ్చి, ప్రజలకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించే విధంగా పుస్తక మెటీరియల్‌ను అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఔషద మొక్కలపై డాక్టర్ హేమాక్షి అక్కడ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీనివాసరావు, పద్మ, విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిడి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-అడ్డతీగల : మండలంలోని గురుకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య మంగళవారం సందర్శించారు. ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.తులసిరామ్, అధ్యాపక సిబ్బందితో సమావేశమై విద్యా సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు శారీరకోపాధ్యాయ నైపుణ్యాలు, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులతో మాట్లాడిన డిప్యూటీ డైరెక్టర్, ప్రస్తుతం ప్రబలుతున్న సీజనల్ వ్యాధుల నుండి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచిస్తూ, కళాశాల చదువులో ముందంజలో నిలవాలని ఆహ్వానించారు.రాబోయే దసరా సెలవుల సందర్భంగా విద్యార్థులు ఇంటి వద్ద జాగ్రత్తలు పాటిస్తూ వాగులు, వంకలు వంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లరాదని హెచ్చరించారు. దసరా ఉత్సవాలలో కూడా సంయమనంతో పాల్గొని, సెలవుల అనంతరం ఆరోగ్యంగా తిరిగి కళాశాలకు రావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గురుకుల సెల్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, ప్రిన్సిపాల్ బి. తులసి రామ్ మరియు కళాశాల అధ్యాపక బృంద సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
బుధవారం 24, సెప్టెంబరు 2025

డాక్టర్ వంపూరు గంగులయ్యకు శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర-చింతపల్లి : జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన డాక్టర్ వంపూరు గంగులయ్యను జానపద కళలు, సృజనాత్మక అకాడమీకి చైర్మన్‌గా నియమించడమే గాక నేడు విజయవాడ హరిత బెర్మ్ పార్క్‌లో ఘనంగా బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేయడం సంతోషకరమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్, సీనియర్ నాయకులు ఉగ్రంగి లక్ష్మణరావులు అన్నారు. జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వంపూరు గంగులయ్య, సీత దంపతులను కలిసినవారు దంపతులిద్దరికీ దుశ్శలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటే ఏమి చేస్తున్నారు

- అసలు ఇది నగర పంచాయతీ కార్యాలయమేన
- ఖాళీ స్థలాలను రోగాలకు నిలయంగా మార్చకండి
- కలెక్టర్ ప్రశ్నలకు నీళ్లు నమిలిన నగర పంచాయతీ సిబ్బంది

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ నగర పంచాయతీ కార్యాలయాన్ని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు సుమారు రెండు గంటల పాటు కలెక్టర్ గడపడంతో పలువురు సిబ్బందిలో వెన్నులో వణుకు పుట్టింది ప్రతి విభాగంలో ఉన్న ఉద్యోగి వద్దకు వెళ్లి వారు చేస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క ఉద్యోగి నుంచి శాఖపరమైనటువంటి వివరాలు రాబట్టారు జిల్లా కలెక్టరే ఒక్కొక్క ఉద్యోగి వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీస్తుండడంతో నగర పంచాయతీ సిబ్బందికి ముచ్చెమటలు పట్టించాయి పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు గురవుతుంటే ఏం చర్యలు తీసుకుంటున్నారు అంటూ కమిషనర్ రత్నరాజును ప్రశ్నించారు ఎంతమందికి నోటీసులు ఇచ్చారో తనకు చెప్పాలని కమిషనర్ సూచించారు. ఆక్రమణలకు గురవుతుంటే ఏం చేస్తున్నారు అని కమిషనర్‌పై అసహనం వ్యక్తం చేశారు. కమిషనర్ సమాధానానికి ఆయన సంతృప్తి చెందలేదు ఆక్రమణదారుల వద్ద పొజిషన్ ధ్రువపత్రాలు ఉన్నట్లు కమిషనర్ వివరించారు,నగర పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులు దేవాదాయ శాఖ స్థలాలు స్మశానాలు ఇతర ప్రభుత్వ స్థలాలు గుర్తించి పొజిషన్ సర్టిఫికెట్లు రద్దు చేయాలని సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ కు ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలని నగర పంచాయతీ కమిషనర్ కు ఆదేశించారు పట్టణములో చెరువులు అభివృద్ధి పై ఏమి చర్యలు తీసుకున్నారని కమిషనర్ను ప్రశ్నించారు దీనిపై స్పష్టతలేని సమాధానం రావడంతో మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా పాలకొండలో ఉన్నటువంటి చెరువులను గుర్తించి వాటిని శుభ్రం చేసి టేకు చెట్లు పండ్ల మొక్కలను నాటించి ప్రజలకు వాకింగ్ మార్గంగా తీర్చిదిద్దాలని కమీషనర్ కు ఆదేశించారు నగర పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది వద్ద పూర్తిస్థాయి సమాచారం పట్టణాభివృద్ధిపై ప్రణాళికలు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు ఆర్ ఐ హరీష్ కు పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాలను ఎన్ని గుర్తించారని కలెక్టర్ ప్రశ్నించారు ఖాళీ స్థలాలు రోగాలకు నిలయంగా మార్చ వద్దు అని పేర్కొన్నారు ఆర్ఐ హరీష్‌కు పట్టణ పరిస్థితులపై పలు వివరాలను అడగ్గా పూర్తిస్థాయి సమాచారం ఇవ్వకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు కార్యాలయ పరిసరాలు కార్యాలయ గదులు చిందర వందరగా ఖాళీ డొక్కులు మూటలు పడి ఉండడం చూసి కార్యాలయాన్ని ఇలాగే ఉంచుతారా అని ప్రశ్నించారు తక్షణమే కార్యాలయాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని మళ్లీ నేను వచ్చేసరికి మార్పు లేకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు అనంతరము నగర పంచాయతీ అన్ని విభాగాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. నగర పంచాయతీ ఉద్యోగుల్లో గుబులు... పాలకొండ నగర పంచాయతీ ఉద్యోగుల తీరుపై ప్రజల నుంచి బహిరంగంగానే ఆరోపణలు విమర్శలు వస్తున్నాయి ప్రతి పనికి ఓ ధరను నిర్ణయించి ఆ మొత్తం ముట్టచెప్పితే తప్ప పని జరగని పరిస్థితి నెలకొని ఉంది ఉద్యోగుల మధ్యన కుమ్ములాటలు ఆధిపత్య పోరు సమన్వయ లోపం తో ప్రజలకు సేవలు పూర్తిగా విస్మరించారు. వ్యక్తిగత ప్రయోజనం కోసమే పనిచేస్తూ పాలకొండ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ప్రజల నుంచి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి దీనికి తోడు మంచినీటి సరఫరా విద్యుత్తు వెలుగులు పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా గాడి తప్పిందని ఇటీవల జరిగిన నగర పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఆర్ఐ పనితీరుతో పాటు ఇతర ఉద్యోగుల పనితీరుపై కౌన్సిలర్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగుల పనితీరుపై నిఘా పెట్టడంతో ఉద్యోగులలో కలవరం ప్రారంభం అయ్యింది ఇంతవరకు నగర పంచాయతీ సిబ్బంది చేస్తున్నటువంటి అరాచకాలు అవినీతి బయటపడతాయని ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నట్టు తెలుస్తుంది, దీనికి తోడు ఈ నగర పంచాయతీలో ఏసీబీ దాడులలో దొరికిపోయి కటకటాల పాలైన కమిషనర్లు, ఇప్పటికైనాఉద్యోగులు తన స్వార్థాన్ని వీడనాడి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని పట్టణ వాసుల నుంచి వినబడుతుంది మొత్తం మీద ఇంతవరకు తమకు అడ్డే లేదనుకున్న నగర పంచాయతీలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు కలెక్టర్ ప్రత్యేక నిఘా ఉంచడం కలవరపాటుకు గురిచేసింది పాలకొండ నగర పంచాయతీపై కలెక్టర్ దృష్టి సారించడంతో పట్టణంలో చర్చాంసనీయంగా మారింది.

ఆది కర్మయోగిపై పీఓ సమీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆది కర్మయోగి అభియాన్ కింద సిద్ధం చేసిన విజన్ ప్లాన్‌ను ఎంపీడీఓలు పున:పరిశీలించి ఐటీడీఏకు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో ఆది కర్మయోగి అభియాన్‌పై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనీలు, బ్లాక్ మాస్టర్ ట్రైనీలతో జేసీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పార్వతీపురం, జి.ఎల్.పురం, జియ్యమ్మవలస, కురుపాం, కొమరాడ, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, పాలకొండ, భామిని, వీరఘట్టం మొదలగు 12 మండలాల్లోని 165 గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలు కానుందని తెలిపారు. ఈ 165 గ్రామాల్లో గల 949 హేబిటేషన్లను కవర్ చేస్తూ గ్రామ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇదివరకే ఆదేశించామని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 6 నుంచి ఇప్పటి వరకు నిర్దేశించిన షెడ్యూలు మేరకు ప్రతీ హిబిటేషనును కవర్ చేస్తూ గ్రామసభలు నిర్వహించిన సంగతిని ఆయన గుర్తుచేసారు. 5 గ్రామాలు మినహా మిగిలిన 160 గ్రామాల్లో గ్రామ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అయిందని, బుధవారం వరకు సమయం ఉన్నందున ఆ గ్రామాలకు చెందిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. గ్రామాల్లో గుర్తించిన ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.ప్రాధాన్యత అంశాలను తమ దృష్టికి తీసుకు రావాలని, రానున్న మూడు రోజుల్లో వాటి వివరాలను సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన గ్రామ కార్యాచరణ ప్రణాళికను సమర్పించడంతో పాటు ఆది కర్మయోగి వెబ్ సైట్ నందు నమోదు చేయడం పట్ల అవగాహన ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ఏపీఓ ఎ.మురళీధర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనీలు, బ్లాక్ మాస్టర్ ట్రైనీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో నిబంధనలు పాటించాల్సిందే : సిఐ వినోద్‌బాబు

విశాలాంధ్ర-చింతపల్లి : దసరా ఉత్సవాలకు సంభందించి పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాల్సిందేనని చింతపల్లి సిఐ ఎం వినోద్ బాబు అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా సూచనల మేరకు చింతపల్లి అన్నవరం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో దసరా ఉత్సవాల్లో పోలీసులు సూచించిన నిబంధనలను నిర్వాహకులు తప్పకుండా పాటించాల్సిందేనని సూచించారు. ఈమేరకు ఉత్సవాల్లో మండపాలు, పందిళ్లు, వేసుకునేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ల అనుమతి తప్పనిసరి అన్నారు. మండపాల వద్ద డి జె వంటి అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్స్ ను అనుమతింపబడవన్నారు సాధారణ మైక్ మాత్రమే ఉపయోగించాలని, అదికూడా అనుమతి పొందాలన్నారు. మండపాల కారణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకూడదని, రాత్రి 10 గంటల అనంతరం ఏవిధమయిన అశ్లీల నృత్యాలు నిర్వహించరాదన్నారు. ఇతర మతాల ప్రజలకు వారి ప్రార్ధనా మందిరాలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. శోభాయాత్ర సమయంలో మద్యం సేవించి దురుసుగా ప్రవర్తించడం గాని, వాహనాలు నడపడంగాని చేయరాదన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో దసరా పర్వదినాన్ని నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

కార్మికుల పనివేళలు పెంపు నిర్ణయం మానుకోవాలి

విశాలాంధ్ర-కురుపాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై 8 గంటల నుంచి 13 గంటలకు పెంచినటువంటి పనిగంటలను వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రీన్ అంబాసిడర్లు పంచాయితీ కార్మికులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అందులో భాగంగానే శుక్రవారం అసెంబ్లీలో 8 గంటల పని దినాన్ని13 గంటలు గా మారుస్తూ కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని కూటమి ప్రభుత్వం కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడాలని 1920వ సంవత్సరం లోనే స్వతంత్ర పోరాటంలో, భాగంగా 8 గంటల పని దినంగా గాంధీ మహాత్ముడు తో పాటు వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని దానికి అనుగుణంగానే అప్పటినుండి ఎనిమిది గంటల పని దినం మన దేశంలో అమలు జరుగుతుందని, స్వాతంత్ర్యం తర్వాత 1948లో పారిశ్రామిక చట్టం దేశంలో అమలు ప్రారంభమైనప్పటి నుండి 8 గంటల పని దినం అనేది దేశంలో అమలు జరుగుతుందని, అంతటి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ఇప్పుడు తుంగలో తొక్కడం అత్యంత హేయమైన చర్యని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహం అయ్యావనటానికి ఇదే నిదర్శనమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటలకు పని దినాన్ని 13 గంటల పని దినంగా మారుస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ సమస్యపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కె. సీతారాం, కార్మికులు సింహాచలం, చంటి, గౌరీ, వినోద్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

దసరా బాణీలతో పాటలు పాడిన పనుకుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పనుకుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చప్ప ఈశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు దసరా పండుగ సందర్భంగా పూర్వకాలంలో చేసిన విధంగా ఇంటింటికీ వెళ్లి పాటలు పాడుతూ దసరా పండుగ ప్రాధాన్యత వివరించారు. అప్పట్లో పాడిన దసరా పాటలను పిల్లలు ఇంటింటికీ బాణాలతో విచ్చేసి పాడటంతో గ్రామస్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. హెచ్ఎం చప్ప ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పెంట మోహనరావు, ఏ.శ్రీనివాసరావు, ఎస్.సత్యంనాయుడులు ఎదురు కర్రలతో బాణీలను తయారుచేయించి పిల్లలకు అందజేసారు. దసరా పండుగ ప్రాధాన్యత, సంస్కృతిని వివరించారు.

జాయింట్ కలెక్టర్‌ను కలిసిన 104 జిల్లా మేనేజర్

విశాలాంధ్ర-బెలగాం : 104 జిల్లా మేనేజర్ ఎన్.క్రిష్ణ మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పూలబొకే అందచేశారు. ఈసందర్భంగా 104 వాహనాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయి, వాటి పనితీరు ఎలా ఉంది, ముఖ్యంగా హిల్ ఏరియాలలో గిరిజనులకు అందుతున్న వైద్య సేవలు తీరును, గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న తీరు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు మొదలైన వాటి వివరాలు ఆయన అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని ఆయన కోరారు.

స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో గల స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కరువైందని, వెంటనే వాటిపై దృష్టి సారించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలో రాయగడ రోడ్డు చివరన లెప్రర్స్ కాలనీకి దగ్గరలో గల స్మశానం, రామాపురం కాలనీ చివరన గల రెండు స్మశానాలు, రెడ్డి వీధి చివరన గల స్మశానం, బెలగాం చర్చి వీధి చివరన గల స్మశానం, టౌన్ రైల్వే గేట్ ప్రక్కన గల స్మశానం మరియు వివిధ స్మశానాల్లో బోర్లు పూర్తిగా పాడైనాయని, రోడ్లు పూర్తిగా లేవని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో ప్రభుత్వం కేటాయించి గుర్తింపు పొందిన 16 స్మశానాల్లో 14 మాత్రమే మిగిలి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాటిలో కూడా రోడ్లు, స్మశాన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కావున ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో స్పందించి పట్టణంలో గల స్మశానవాటికల్లో రోడ్లు వేయాలని, బోర్లు తీయాలని, విశ్రాంతి కొరకు షెడ్లు వేయాలని, గేట్లు, ప్రహరీ గోడలు నిర్మించాలని, స్మశాన వాటికల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి కృషి చేయాలని అలాగే కబ్జాదారులపై తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.రాజశేఖర్, పి.గాంధీ, పి.వరదరాజు, జె.సత్తిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిఎల్ డివోగా విజయ్‌కుమార్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2007 గ్రూప్ -1 అధికారి. ఇప్పటివరకు విశాఖ జిల్లా పద్మనాభం ఎంపీడీవోగా వ్యవహరించారు. పదోన్నతి పై చింతూరు వచ్చారు. ఇప్పటివరకు డివిజనల్ అభివృద్ధి అధికారిగా రంపచోడవరం ఇన్చార్జిగా వ్యవహరించేవారు. దీంతో అభివృద్ధి కుంటు పటుపడుతుందని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని చింతూరుకు కొత్తగా డివిజనల్ అధికారిని నియమించింది. ఈమేరకు చింతూరులో కొత్తగా కార్యాలయం కూడా ప్రారంభమైంది. చింతూరు, వీఆర్పురం, కూనవరం, ఎటపాక మండలాల్లోని గ్రామపంచాయతీలు అభివృద్ధి జరపటానికి, చింతూరులో ప్రథమంగా డివిజనల్ కార్యాలయం ప్రారంభమైంది.

ఆదివాసీలను అడవి నుండి గెంటివేతకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

- హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలి
- అరణ్య గర్జన యాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనరస ఆరోపణ

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతం నుండి ఆదివాసీలను గెంటి వేసేందుకు కేంద్ర, రాష్ట్రాలలోని కూటమి ప్రభుత్వాలు కుట్ర పూరితంగా ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్ట్ కు ఇచ్చాయని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి అప్పలనరస అన్నారు. మండలంలోని సమగిరి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ అధ్యక్షత హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అరణ్య గర్జన సమావేశంలో అప్పల నరస మాట్లాడుతూ ఆదివాసీలను అడవి నుండి గెంటివేసేందుకు మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇచ్చాయని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, గ్రామ సభ తీర్మానం లేకుండా, పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ తీర్మానాలను పట్టించుకోకుండా, అనుకూలమైన (పీజుబిల్) రిపోర్ట్ తయారు చేసి, ఆదివాసీల జీవనోపాధి, సంస్కృతి, మరియు అడవులను నాశనం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ విధ్వంసానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యాత్రలో ఆదివాసీలు, స్థానిక ప్రజలు, సీపీఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను వ్యతిరేకిస్తూ నినదించారు. ఆదివాసీలను "జలసమాధి" చేసే ఏప్రయత్నమైనా ప్రతిఘటనను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఆదివాసీల హక్కుల రక్షణ, అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ తీర్మానాలను అమలు చేయాలని, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేసి, ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు, స్థానిక ప్రజలతో కలిసి ఈ కుట్రను భగ్నం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి పెద్ద తేడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాధ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, సింహాద్రి, వరహాలు బాబు, అధిక సంఖ్యలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

సర్వేశ్వరరావు, సోమల ఆశయ సాధనకు కృషి చేద్దాం : టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మాజీ ఎమ్మెల్యేలు కిడారి సర్వేశ్వరరావు, శివేరి సోమల ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం లివిటీ పుట్ గ్రామంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శివేరి సోమ ఏడవ వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణులు ఘన నివాళులు అర్పించి కిడారి, సోమ అమర్ రహే జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేస్తూ స్మరించుకున్నారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ నాయకుడు పాండురంగ స్వామి, టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి, పెదబయలు పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, వై సర్పంచ్ మధు, టిడిపి నాయకులు లైకోన్, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సుర్మతి పాఠశాల హెచ్ఎం మృతి

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలంలోని సుర్మతి ప్రభుత్వ బాలికల పాఠశాల గ్రేడ్1 ప్రధానోపాధ్యాయురాలుదుప్ప రూపవతి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జి మాడుగుల మండలం సుర్మతి ప్రభుత్వ బాలికల పాఠశాలలో గ్రేడ్1 ప్రధానోపాధ్యాయురాలు పనిచేస్తున్న రూపవతి, ఇటీవలే దసరా సెలవులు కావడంతో పాడేరు మండలంలోని తమ గ్రామానికి వెళ్లారు. అయితే సోమవారం హఠాత్తుగా.గుండెపోటు వచ్చి అస్వస్థతకు గురికావడంతో పాడేరు ప్రభుత్వజిల్లా ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కెజిహెచ్కు రిఫర్ చేయగా, అక్కడ వైద్య సేవలు పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

తొలగింపు ఆలోచన మానుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన గర్భిణీల వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తూ గిరిజన గర్భిణీలకు వైద్య సేవలు అందిస్తున్న వారిని తొలగించాలనే ఆలోచన జిల్లా అధికారులు మానుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్షులు తాడంగి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడు సంవత్సరాలుగా ఛాలీ చాలని జీతంతో గిరిజన గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. అలాగే వారికి గత ఏడు నెలలుగా ఇవ్వాల్సిన బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సాలూరు, గుమ్మలక్ష్మీపురం వైటీసీలో నిర్వహిస్తున్న గిరిజన గర్భిణీ స్త్రీలు వసతి గృహం సేవలకు "నీతి అయోగ్" కూడా గుర్తించి ప్రసంసించిదని తెలిపారు.

మన్య ప్రాంత సమస్యలపై శాసనసభలో ఎమ్మెల్యే చర్చ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గం పరిధిలో గల కుసిమి మరియు సీతంపేట కేంద్రాల్లో జరుగుతున్న సంతల అభివృద్ధి కోసం ఆదివాసిలు అటవీ ఉత్పత్తులు మార్కెట్ చేసుకొనుటకు వారి సౌలభ్యం కోసం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అమరావతిలో నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాలలో, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మన్యం ప్రాంతం సమస్యలపై ఆర్ అండ్ బి, మంత్రికి కోడిశ నుండి ఓంద్రు జోల రహదారి మరియు కోడిస నుండి వజ్జయి గూడ రహదారిని మంజూరు చేయాలని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారులను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు అన్నారు.

మన్యంలో 50 పీవిటిజీ హోమ్ స్టేలు లక్ష్యం కావాలి

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో వచ్చే పర్యాటకుల కొరకు 50 పీవిటిజీ హోమ్ స్టేలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా అడాలి వ్యూపాయింట్ సందర్శన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. సీతంపేట చుట్టు పక్కల సుందరమైన ప్రదేశాలు ఉన్నాయని, అయితే వచ్చే పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అవసరమైన వసతులు లేవని అన్నారు. ఇందుకోసం ఈ ఏడాది ఐటిడిఏ ద్వారా వ్యూ పాయింట్స్, జలపాతాలు చుట్టుపక్కల 50 పీవిటిజి హోమ్ స్టేలను నిర్మించేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు స్థానిక యువతకు రుణాలు మంజూరుచేయాలని, పర్యాటకుల కొరకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చుక్కగొయ్యి గ్రామానికి రహదారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీ పరిధిలోని చుక్కగొయ్యి గ్రామంలో సుమారు 20 పీవిటిజి కుటుంబాలు గత 50 ఏళ్లుగా రహదారి సౌకర్యం లేకుండానే జీవిస్తున్నారు ఆధునిక ప్రపంచం వేగంగా ముందుకెళ్తున్న ఈ కాలంలోనూ, ఈ కుటుంబాలు ఇంకా కాలిబాటలకే పరిమితమవ్వడం బాధాకరం. గత ఏడాది, గ్రామస్థులు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రావెల్ రహదారిని నిర్మించుకున్నారు. బొడ్డమానుపాకల గ్రామం నుంచి చుక్కగొయ్యికి వెళ్లే మార్గంలో ఉన్న చిన్న వాగుపై గ్రామస్థులే తమ సొంత నిధులతో కల్వర్టును నిర్మించుకున్నారు.అయితే, గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఆ కల్వర్టు పూర్తిగా దెబ్బతిని ఎత్తుకుపోయింది. దాంతో, రహదారి పూర్తిగా తెగిపోయింది. అప్పటి నుండి గ్రామస్తులు మళ్లీ పాత తరహాలో కాలిబాటను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురైంది. వృద్ధులు, బాలురు, గర్భిణీలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ఇదే సమయంలో ప్రభుత్వం మాకు శాశ్వత రహదారి, పక్కా కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మేము కూడా దేశ పౌరులమే. మాకు కూడా తగినవారిగా జీవించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అవసరం," అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామ పరిస్థితి మౌలిక సదుపాయాల లేమి వల్ల ఎంతో వెనకబాటులో ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, శాశ్వత రహదారి మరియు బలమైన కల్వర్టు నిర్మాణం చేపట్టి, పీవిటిజి కుటుంబాలకు గమనయోగ్యమైన జీవన మార్గాన్ని అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

డిగ్రీ కళాశాలలో ఆయుర్వేదిక్ డే నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం ఆయుర్వేదిక్ డే నిర్వహించారు. ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులతో ఆయుర్వేదిక్ మొక్కలు నాటడంతో పాటు, పలుపోటీలు నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్ చింతల నారాయణదేవ్ ఆయుర్వేదిక్ వైద్యంగూర్చి వివరించారు. నేటికాలంలో దీర్ఘకాలిక రోగాలు నయం కావడంలో ఆయుర్వేద వైద్యం కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఎన్నోఏళ్ల నుండీ ఆయుర్వేదం ఎంతో ప్రాచుర్యం పొందుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డా.వంపురు గంగులయ్యకి జనసేన నాయకులు అభినందనలు

విశాలాంధ్ర-జీకే వీధి : రాష్ట్ర జానపద సృజనాత్మకత అకాడమీ చైర్మన్‌గా డాక్టర్ వంపూరు గంగులయ్య పదవి బాధ్యతలు విజయవాడలో మంగళవారం స్వీకరించారు. విజయవాడలో జరిగిన పదవి బాధ్యత స్వీకరణ మహెూత్సవ కార్యక్రమంలో సంకాడ పంచాయతీ జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఉలం ఈశ్వరరావు, సాగిన బ్రహ్మాజీ పడాల్, వంగి శ్రీను, దుచ్చురి కోటేశ్వరరావు ,జర్త బాబురావు, దేశగిరి వీరన్న పడాలి, వంతల రాజబాబు పాల్గొని అనంతరం చైర్మన్ డాక్టర్ ఒంపూరు గంగులయ్య నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దుస్సాల్వతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గిరిజన ప్రాంతాల సంతల అభివృద్ధికి రహదారులు మంజూరు చేయండి

దుర్గమ్మ భక్తులకు ఎమ్మెల్సీ విక్రాంత్ దంపతులు అన్న ప్రసాద సేవలు

విశాలాంధ్ర-పాలకొండ : శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాలకొండ వాసుల ఇలవేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం దుర్గమ్మ భక్తులకు స్థానిక ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ దంపతులచే అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, విక్రాంత్ తనయుడు పాలవలస మణికంత,పాలవలస ధవలేశ్వరావు పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మధరావు కడగల వెంకటరమణ దుప్పాడ పాపినాయుడు నీలాపు శ్రీనివాసరావు అన్న ప్రసాదాలను ఆలయ సాంప్రదాయ ప్రకారము ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము దుర్గమ్మ భక్త మహాశయులకు ప్రతి ఒక్కరికి అన్న ప్రసాదాలను వడ్డించారు,వీరితోపాటు కౌన్సిలర్లు కిల్లారి మోహన్ రావు కోడెం విజయ్ కుమార్ తూముల లక్ష్మణరావు వల్ల భానుబాబు భాసూరు కాంతారావు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.